# నవజాత మరియు తక్కువ బరువు గల శిశువుల సంరక్షణ

## నవజాత శిశువుల సంరక్షణ

- కొత్తగా పుట్టిన శిశువు సున్నితంగా ఉంటుంది మరియు శిశువు గురించి సక్రమమైన సంరక్షణ తీసుకోవటం అవసరం.
- శిశువుని
  - పుట్టిన వెంటనే తుడిచి, గుడ్డలో చుట్టాలి. మెత్తటి తడి గుడ్డతో శుభ్రం చేసిన తర్వాత మెత్తటి పొడి గుడ్డతో తుడవాలి.
  - వాతావరణ పరిస్థితుల అనుగుణంగా సక్రమంగా కవర్ చేసి, వెచ్చదనం ఉండేలా చేయాలి.
  - తల మరియు పాదాల్ని కవర్ చేయాలి.
  - తల్లి ఛాతీ మరియు కడుపుకి దగ్గరగా ఉంచాలి.
  - మొదటి 24 గంటల్లో కనీసం ఒకసారి మల విసర్జన మరియు మొదటి 48 గంటల్లో కనీసం ఒకసారి మూత్ర విసర్జన చేయాలి.



- కొత్తగా పుట్టిన శిశువుకి మొదటి 24-48 గంటల లోపు మరియు తక్కువ బరువుతో పుట్టిన శిశువులకి మొదటి 7 రోజుల వరకు స్నానం చేయించకూడదు.
- ఆహారం ఇచ్చిన తర్వాత త్రేపు తెప్పించాలి.
- బొడ్డు తాడు శుభ్రంగా మరియు పొడిగా ఉంచాలి. సూచించిన మందులు మినహా బొడ్డు తాడుపై ఇతర పదార్థాలు వాడకూడదు.
- అనారోగ్యంగా ఉన్న ప్రజలకి దూరంగా శిశువుల్ని ఉంచాలి మరియు శిశువుని కేవలం కొద్దిమంది చేతుల్లో మాత్రమే ఉండేలా భద్రతవహించాలి.

### కొత్తగా పుట్టిన శిశువు సంరక్షణ కోసం గృహ సందర్శనల షెడ్యూల్

- కొత్తగా పుట్టిన శిశువుని వెచ్చగా ఉంచి, ప్రత్యేకంగా తల్లిపాలు ఇచ్చేలా చేయటమే ఈ గృహ సందర్శనల లక్ష్యం.
- పుట్టిన వెంటనే లేదా మొదటి 24 గంటల లోగా శిశువుని సందర్శించాలి మరియు శిశువు ఇంట్లో పుట్టినట్లైతే 2వ రోజున సందర్శన చేయాలి.
- శిశువు ఆసుపత్రిలో పుడితే మీరు శిశువుని 3, 7, 42 వ రోజున శిశువుని సందర్శించాలి.
- శిశువు ఇంట్లో పుడితే 1, 3, 7, 42 వ రోజుల్లో సందర్శన చేయాలి.
- తక్కువ బరువుతో, అనారోగ్యంగా, నెలలు నిండకుండా పుట్టిన శిశువుల కోసం అదనపు సందర్శనలు చేయాలి.
- తక్కువ బరువుతో పుట్టిన శిశువుల్ని అదనంగా 14, 21, మరియు 28 రోజుల్లో సందర్శన చేయాలి.

## తక్కువ బరువుతో పుట్టిన శిశువుల సంరక్షణ

2.5 కేజీల కంటే తక్కువ బరువుతో పుట్టిన శిశువులకి ఈ కింది సంరక్షణ అవసరం:



- అదనపు వెచ్చదనం కలిగించాలి మరియు శిశువుని వెచ్చగా ఉంచాలి మరియు తల్లి శరీరానికి హత్తుకొన్ని ఉండేలా చూడాలి. (కంగారూ సంరక్షణ).
- కుటుంబం వీటికి తప్పక నిర్వహించాలి:
  - పలుచని బట్టలు మరియు దుప్పట్లలో శిశువుని చుట్టిపెట్టాలి.
  - వేడి కోల్పోకుండా ఉండటానికి తలని బట్టతో చుట్టి ఉంచాలి.
  - శిశువుని తల్లి ఛాతీ మరియు కడుపుకి చాలా దగ్గరగా ఉంచాలి.
  - తల్లి శరీరానికి దగ్గరగా లేనప్పుడు వెచ్చటి నీళ్లు నింపిన సీసాల్ని బట్టల్లో చుట్టి శిశువుకి ఇరు వైపులా ఉంచాలి.
  - శిశువుకి తరచుగా తల్లిపాలు ఇవ్వాలి.
- మొదటి ఏడు రోజులు తక్కువ బరువు గల శిశువులకి స్నానం చేయించరాదు.





### అంగన్‌వాడి కార్యకర్త పాత్ర

- ప్రసవించిన వెంటనే మరియు 6 నెలల వరకు తల్లిపాలు ఇవ్వటం ప్రారంభించాలని తల్లిని ప్రోత్సహించి కౌన్సిల్ చేయాలి.
- సీసాలతో పాలు ఇవ్వటం, ఆరంభంలోనే స్నానం చేయించటం, నోటి ద్వారా వేరే పదార్థాల్ని ఇవ్వటం వంటి హానికరమైన పద్ధతుల్ని ప్రోత్సహించరాదు.
- కొత్తగా పుట్టిన శిశువుల సంరక్షణ కోసం సూచించిన విధంగా గృహ సందర్శనలు చేయాలి.
- శిశువు పుట్టిన వెంటనే, తల్లి మరియు పిల్లల భద్రత కార్డ్‌లో సమయం మరియు బరువుల్ని నమోదు చేయాలి.
- ప్రతీ సందర్శనలో, శిశువు బరువుని పర్యవేక్షించాలి మరియు గ్రోత్ చార్ట్ పై నమోదు చేయాలి. సాధారణంగా కంటే భిన్నంగా ఉన్నట్లు గమనిస్తే పద్ధతుల ప్రకారం చర్యలు తీసుకోవాలి.
- కొత్తగా పుట్టిన శిశువుల్లో  సెప్సిస్ లేదా ఇతర అనారోగ్యాల ప్రారంభపు చిహ్నాల్ని గుర్తించాలి మరియు వెంటనే ఆసుపత్రిలో సూచించాలి.
- బలహీనంగా ఉండే మరియు ఎల్‌బిడబ్ల్యూ శిశువుల్ని నిర్వహించటంలో సహాయపడాలి.
  - ఆహారం తీసుకోవటం సక్రమంగా జరిగేంతవరకు రోజుకి రెండుసార్లు తరచుగా సందర్శనలు చేయాలి.
  - పరిశుభ్రత, ఆహారం ఇవ్వటం, తల్లిబిడ్డల శరీరాలు తాకేలా వాళ్లని దగ్గరగా ఉంచటంతో సహా వెచ్చదనం విషయంలో మరింత శ్రద్ధవహించాలి.
  - అవసరమైతే రొమ్ము నుంచి పాలని పిండి ఇవ్వాలి.